# వీరారెడ్డిసత్రం- ఇదెక్కడి న్యాయం?

మద్రాసులో నెల్లూరీయుల స్వగృహం నిగర్వంగా భావించబడిన వాకాటి వీరారెడ్డి ధర్మకాలపు గూర్చి (అక్టోబరు 15, 22) నాటి సంచికల్లో రాయబడిన విషయాలు, స్థితిగతులను గూర్చి విపులంగా రాసినందుకు ధన్యవాదాలు. వీరారెడ్డిసత్రం అనగానే మనకు గుర్తుకు వచ్చేది, ఆ వీరారెడ్డి ఎవరైనదీ, ఆయన పేర మద్రాసు మహానగరంలో అత్యంత

## మేము-మీరు

ప్రధానమైన ప్రాంతంలో, అతిసామాన్యులకు కూడా అందుబాటులో వుండేవిధంగా, ఎవరు, ఎప్పుడు, ఎందుకు సత్రం కట్టించారో ఈ తరానికి తెలియకపోయినా.

ఏ ధర్మసత్రమైనా, ఏది నిర్మాణం చేయ్యదలచిన వ్యక్తుల ప్రమేయం: తర్వాత అదిసమాజపరమవుతుంది. వీరారెడ్డి సత్రం కొందరి దాతల, ఉదారుల విరాళాల వల్ల ఏర్పడినది. అదే నిర్మాణం పూర్తయి, అది ప్రజోపయోగానికి అంకితమైన తర్వాత, ఆ దాతలు దాని సొంతదారులు కారు. వారు కేవలం ధర్మకర్తలుమాత్రమే అవుతారు.

వీరారెడ్డిసత్రం విషయంలో అట్లా జరిగినట్లు కనబడదు. పరిపాలించే అధికారంతప్ప, అన్యాక్రాంతం చేసేహక్కు తమకు ఏమాత్రంలేదు. ధర్మకర్తలవర్గం సత్రాన్ని తిరుపతి దేవస్థానానికి ధారాదత్తం చేయడం తమకుఅధికారాన్ని దుర్వినియోగం చేయడం, ప్రజలు తమపైవుంచిన విశ్వాసాన్ని తమయిష్టానుసారం వాడుకోవడం తప్ప మరేమీకాదు. పైగా ఆ తీర్మానం చేసిన సమావేశానికి కోరం లేకపోవడం మరీ ఘోరం. కోరంలేని సమావేశంలో చేసేతీర్మానం చట్టబద్ధంకాకపోవడమేగాక, అటువంటి సమావేశంలో తీర్మానం చేయడమే గౌరవప్రదమైనవిషయంకాదు. అందరూ వైష్ణవులే, బద్ధులై రాయ్యరే ముఖ్యాయన్న సామెతగా, కార్యవర్గంలో వున్నవారంతా పెద్దలే, అనుభవజ్ఞులే! మరి వారు యిట్లాంటి తప్పుడు తీర్మానాన్ని చేసి, అది ఆధారంగాసత్రాన్ని టి.టి.డి.కి అప్పగించారంటే, ఏమనుకోవాలి? వారు అప్పగించారేపో, ఆ తీర్మానం చెల్లుతుందా లేదాఅని ఆయినా పరిశీలించకుండా, తిరుపతి దేవస్థానంవంటి గొప్పసంస్థ ఎట్లా అన్యాయాన్ని స్వీకరించేమకోడానికి తగుదునమ్మా అంటూ ముందుకొచ్చింది?

కోర్టుతీర్పురాకా పేచీవుండడంకూడా మర్యాద అనిపించుకోదు. అది మోసపు తీర్మానమేఅయితే, టి. టి. డి. వారు వెంటనే సత్రాన్నివదలిపెట్టడం న్యాయం, ధర్మం.

నెల్లూరు —'నేనే'

# సంస్మరణ



ఐ. నారాయణన్ నాయర్

ప్రొ॥ నారాయణన్ నాయర్ సోడాఫ్యాక్టరీ

సుబేదారుపేట - నెల్లూరు.

మా అభివృద్ధికి మూలపురుషుడు

మమ్ము తీర్చిదిద్దిన అనురాగమూర్తి

మాకు దూరమై

4—11—82 తేదికి రెండు సంవత్సరాలు నిండినది.

ఈ ద్వితీయ వర్ధంతి సందర్భంలో

ఆ అమృతమూర్తిని సంస్మరిస్తూ

యం. కొచ్చమ్మణియమ్మ (భార్య)

దేవయాని బాలచంద్రన్ (కుమార్తె)

— కుమారులు —

| | |
|---|---|
| రెసునందన్ | కృష్ణకుమార్ |
| భక్తవత్సలన్ | గోపి ఓమల్ |
| చంద్రశేఖరన్ | రవీంద్రన్ |

# నష్టంలో తేడా లేనప్పుడు సాయంలో తేడాలెందుకు?

తుఫానులో నష్టపోయిన రైతాంగానికి సహాయం ప్రకటిస్తూ ముఖ్యమంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి ఐదెకరాలలోపున్న రైతులమాట మాత్రమేచెప్పారు. ముఖ్యంగా నిమ్మతోటల విషయంలో, ఎకరాకు రూ. 1250 లు మార్జిన్ మనీగా యిచ్చి, తర్వాత దాన్నే సబ్సిడీగా మారుస్తామనిచెప్తూ, అది ఐదెకరాల రైతులకు మాత్రమేనని; అంతకంటే ఎక్కువవున్న రైతులు ఈ సదుపాయానికి అనర్హులనీ చెప్పారు.

ఈతారతమ్యం ప్రభుత్వానికేకాకుండా ప్రకృతికికూడావుండివుంటే, అప్పుడుఐదెకరాలుపైబడిన నిమ్మరైతులకు సాయం అవసరంవుండేదికాదు. కాని తుఫాను ఏ రైతుకెన్ని ఎకరాలున్నాయన్నదిచూడదు; ఐదెకరాలలోపు నిమ్మతోటలను మాత్రం ధ్వంసంచేసి, అంతకు పైబడిన వారిని వదలిపెట్టడమూ జరగలేదు. తుఫానుతో రైతులందరూ సరిసమానంగానే నష్టపోయారు. ఐనా ప్రభుత్వానికిమాత్రం ఈ పక్షపాతం ఎందుకు?

ఐదెకరాలు పైబడిన నిమ్మరైతులు భాగ్యవంతులనీకరువుకాటకాలకు,తుఫాను బీభత్సాలకుచెక్కుచెదరని నేవగలవారని ప్రభుత్వంభావిస్తే, అంతకంటే పొరపాటు మరొకటుండదు. నిమ్మతోటల పెంపకం దీర్ఘకాలికవ్యవసాయం. పదేళ్లపాటుపడితే తప్ప ఫలితం చేతికిఅందదు. ఈలోగా ప్రకృతిప్రకోపిస్తే, నిమ్మరైతు నట్టేట మునిగినట్లే! మొన్నటివరకు పావర్లేక నిమ్మచెట్లు మలమలమాడిపోయాయి. ఇంతలో తుఫానువచ్చింది;ఒక్కఊపుకే ఎన్నో చెట్లను నేలకూల్చింది. ఈ నష్టం ప్రతి రైతూ- ఎంతచెట్లుకంతగాలిఅన్నట్లు-అనుభవించాడు.

ప్రభుత్వంయిచ్చే సబ్సిడీ మొత్తం చెట్టుకు రు 12-50 లు అవుతుంది. పడిపోయిన చెట్టును పునరుద్ధరించుకోడానికి ఇది ఏ మూలకూచాలదు. పోనీఅదైనా నష్టపోయిన రైతులందరికీ యివ్వకుండా, ఐదెకరాలు పైబడిన రైతులకు యివ్వనిలేదనడం అన్యాయం, అనుచితం. అంతకంటే, పడిపోయిన చెట్టుకు మాత్రమే సాయంచేస్తామని ప్రకటించివుంటే బాగుం

## జనవాణి

డేది. పడిపోయిన చెట్టును గుర్తించడం మాత్రమే. కొంతకష్టమైనా, అటువంటి ఏర్పాటు చేసి, రైతులందరికీ న్యాయం చేయడం మంచిది.

మలిరెడ్డి జయరామరెడ్డి

గుండవోలు

## రైతుకు సాయం

ఇటీవల పెనుతుఫానులో పంటలు, తోటలు నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం చేయూతనివ్వదలచడం ముదావహం. ఐతే ఈతుఫానులో తోటలు మాత్రమేకాదు నష్టమైంది; అనేకప్రాంతాలలో పశువులకొట్టాములు, మోటారుషెడ్లు వగైరాలుకూడా కూలిపోయి నష్టం వాటిల్లింది. గుడిసెలు పోయినవారికి ఉదారంగా సాయమందిచేవారు అట్లాగే మోటారుషెడ్లు వగైరాలు కూలిపోయిన రైతులకుకూడా యిస్తే బాగుంటుంది. కంట్రోలుధరకు రేకులు, సిమెంటుయిస్తే రైతులకు మేలుజరుగుతుంది.

మొలగనూరు—టి. వెంకటకృష్ణారెడ్డి

## అవతారాలలో అయోమయం!

మాజీయోజనసంఘం మాజీఉపసభ్యుడు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి రాజకీయ అవతారాలు చూస్తుంటే, మాకే అయోమయంగావుంది. ఆనాడు శ్రీ రెడ్డిగారు వై ఇంద్ర అంటూ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని కటు కఠినపదాలతో విమర్శిస్తుంటే మేము సత్తుపగొర్లిచప్పట్లు కొట్టి అభినందించాము. తర్వాత అదేనాయకుడు, అమ్మను తన నెత్తినపెట్టుకొని నవ్వు జగద్రక్షకి అని అభివర్ణిస్తే, అప్పుడుకూడా చప్పట్లుకొట్టి, కానన వరుస్తేదేశం, మరీసాగనంపా. ఇప్పుడు మళ్ళీ విచిత్రంగా, ఇందిరమ్మను నియంత అంటుంటే, వోటికొచ్చిన కీర్లతో నింది స్తుంటే, ఆమెను ప్రజాస్వామ్య వినాశిని అంటుంటే, మేము విని చప్పట్లుకొట్టాలా? బ్రహ్మరథం పట్టాలా? అరకంగా ఆయన్ను ఎక్కించుకొనిఊరేగుతున్నవారి దేమవాలి?

శ్రీనివాసులురెడ్డి ఎప్పుడూ, ఏపార్టీకి క్రమశిక్షణలోవుండి, మెలిగిందిలేదు. తెలుగుదేశం పార్టీ ఇతనను స్వీకరించి, అది ముద్దినట్లు, చేత్రాలుగా రపీదుపంపడం తప్ప చేసిందీ ఏమీలేదు. ఇప్పుడీయన తెలుగుదేశాన్నిమాత్రం నమ్ముకొనివుంటాడని, విశ్వాసంగా పనిచేస్తాడని గ్యారంటీ ఏముంది? పదవి యివ్వకుంటే, దాన్ని నట్టేటముంచడని నమ్మకమేముంది?

వెంకటగిరి —బి. సత్యనారాయణ.

ఏమను కొంటున్నావ్! నేను ఓ పెద్ద పెయింటరు నవుతా!!




ఇండియాలో అత్యధిక శక్తిగల డిటర్జెంట్ బట్టలసబ్బు

# మరొక ఏడు...!

ఆంధ్రప్రదేశ్ జీవితం మరొక ఏడు గడచింది; ఇరవై ఆరవ రాష్ట్రావతరణోత్సవం జరుపుకోవటం జరిగింది. ప్రజలు చేసిన, ప్రజలపాల్గొన్న ఉత్సవం కాదిది; ప్రభుత్వం నిర్వహించిన కార్యక్రమం!

ఈ ఉత్సవాలు ఎంతకృత్రిమంగా వున్నాయో, ఆంధ్రుల సమైక్యతకూడా అంతకృత్రిమంగానేవుంది. ఆంధ్రదేశం భౌగోళికంగా సమగ్రరూపం పొందిందికాని, భావసమైక్యతమాత్రం సిద్ధించలేదు. పాతికేళ్ళు కలసివున్న తర్వాతకూడా పరిస్థితి ఇదే. బయటవారికి ఆంధ్రప్రదేశ్ అంటే ఒకటే; ఆంధ్రులకుమాత్రం అది మూడు ముక్కలు!

ఆంధ్రప్రదేశ్ అవతరణవల్ల తెలుగుదేశం అభివృద్ధిచెందలేదని ఎవ్వరూ చెప్పలేరు; అది బహుముఖంగా అభివృద్ధిచెందుతున్నది. ప్రాజెక్టులు, పరిశ్రమలు, విద్యుచ్ఛక్తి మున్నగు అనేకరంగాలలో ఆంధ్రప్రదేశ్ సాధించిన అభివృద్ధి అద్భుతమైనదే. సాహిత్య సాంస్కృతిక రంగాలలోకూడా దానివికాసం గణనీయమైనదే. అన్నిటినీమించి, దానికొక గుర్తింపు, వ్యక్తిత్వము, విశిష్టత లభించడం విశేషం. ఇది మా ఇల్లు అని ఆంధ్రప్రదేశ్ అవతరణమూలంగా తెలుగువానికి కల్గిన ఆత్మసంతృప్తి, ఆత్మానందం విలువకట్టలేనిది.

ఇవన్నీ నిజమే, కాని ఏ పరమోద్దేశ్యంతో ఆంధ్రప్రదేశ్ ఏర్పడిందో, అదే ఈ నాటికీ కొరతగావుండడం విస్మరించలేని ఒక విషాదకర సత్యం.

[illegible]

ఆంధ్రప్రాంతంలోని తెలుగువాడు తాను తెలుగువాడ్నని త్రికరణశుద్ధిగా భావించలేకున్నాడు; వ్యవహరించలేకున్నాడు. తాను ఆంధ్రుడ్ని, తెలంగాణీయుడ్ని; ఆంధ్రలో తాను కోస్తా ఆంధ్రుడ్ని, రాయలసీమవాడ్ననే భేదభావంతప్ప, సమైక్యతాభావం వారిలో ఏర్పడలేదు. ఎన్నిదశాబ్దాలు గడచినా, ఎన్ని పోరాటాలు ముగిసినా, ఎన్ని ప్రబోధాలు జరిగినా ఈ భేదభావంలో మార్పు రావడంలేదు.

ఇది ప్రజలతప్పుకాదు; స్వార్థపరులైన రాజకీయవాదులతప్పు. అందునా అధికారంలో వున్న కాంగ్రెస్ వాదుల తప్పు. ఆంధ్ర తెలంగాణా తత్వాలను అనుక్షణం గుర్తుచేసే చట్టాలు, నిబంధనలు ఇంకా అమల్లో వున్నాయి. ఆంధ్ర తెలంగాణా ప్రాతిపదికగా పదవుల పంపకం పద్ధతి ఈనాటికీ అమలుజరపబడుతున్నది. ఇంకా ప్రమాదకరమైనవిషయం ఏమిటంటే ప్రాంతీయ తత్వాలే కాకుండా, మండల దురభిమానాలు తీవ్రంగా ప్రకోపిస్తున్నాయి. సమగ్రంగా వుండవలసిన ఆంధ్రప్రదేశ్, సమైక్యంగా వుండవలసిన ఆంధ్రులు ముక్కచెక్కలైపోతుండడం కండ్లారా చూస్తూ నిలబడి చూస్తున్నారు. రాజకీయ వాదులు తమ స్వార్థంకోసం ఎన్నిభేదాలు, ఎన్నితత్వాలు ప్రవేశపెట్టడానికైనా, రెచ్చగొట్టడానికైనా వెనుకాడడంలేదు; ప్రజలహృదయాలలో విషతుల్యం చేయడానికి సంకోచించడంలేదు. అందువల్లనే పాతికేళ్ళుగడచినా ఆంధ్రప్రదేశ్ మూడుముక్కలుగానే వుంది; ఆంధ్రులు మూడుతత్వాలుగానే వున్నారు. ఈ పరిస్థితి ఇటునే కొనసాగితే, కొనసాగనిస్తే ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవాలు ఇంకెంతోకాలం జరుపుకోలేమోననే భయసంకోచాలు కలుగుతున్నాయి. రాజకీయవాదుల స్వార్థానికి ఆంధ్రప్రదేశ్ సమగ్రత బలికాకూడదని, ఆంధ్రుల భావసమైక్యతకు అందరూ చిత్తశుద్ధితో కృషిచేయాలని ఈ ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవ సందర్భంలో ఆకాంక్షిస్తున్నాము ✱

# ఇందిరాగాంధీ ప్రభ చెక్కుచెదర లేదు!

**ఒంగోలులో ఇందిరాగాంధీ**

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఆంధ్రదేశపర్యటన చూసినవారెవరికైనా అనిపించేది కనిపించేది ఒక్కటే - ప్రజలలో ఆమె పలుకుబడి ఏమీతరగలేదు; ఆమె ప్రభ ఏమీ చెక్కుచెదరలేదు. రాజమండ్రి, విజయవాడవంటి నగరప్రాంతాలలోనే ఆమె సభలకు జనం లక్షల సంఖ్యలో, ఒక వెల్లువగా వచ్చారంటే, మరి ఆ మాట అనిపించకుంటా ఎట్లా వుంటుంది?

ఒంగోలుకు ఈవిలేఖరి వెళ్ళినప్పుడు- 30 తేదీ ఉదయం. ఎ. బి. ఎం. డిగ్రీ కాలేజీ మైదానంలో బహిరంగసభ. నిజం చెప్పాలంటే, ఈవిలేఖరికికూడా అంత నమ్మకంలేదు-జనం పెద్దసంఖ్యలో సభకు వస్తారని! పైగా 9, 9-30 గంటలదాకా అంత పెద్దమైదానంలో చాలాపల్చగా కనబడ్డారు జనం. అతే ఉదయంనుంచే ఒంగోలువీధులు జనసమ్మర్దంతో నిండడం తిరాయి. దారిపొడవునా స్వాగతసన్నాహాలు వగైరాల ఏర్పాట్లన్నీ యథాప్రకారం నేత్రపర్వంగా జరిగాయి.

లక్షలు అనే అంకెలబేరంలోకి మేము వెళ్ళడంలేదుగానీ, మొత్తమ్మీద ఆ జనసమూహాన్ని చూస్తే, ఇందిరాగాంధీ మీద, ముఖ్యంగా పేదసాదల్లో, ప్రేమాభిమానాలు పిసమంతైనా తగ్గలేదు; తగ్గాయని అనడం, అనుకోవడం కేవలం బూటకమైనాకావాలి లేకపోతే అమాయకత్వమైనా కావాలి అనిపించింది.

...దంటే, ఇప్పుడెక్కడంట్టినా ఇదొక పెద్ద చర్చఅయిపోయింది. "ఎన్. టి. ఆర్. సభకు ఇన్నిలక్షలు, ఇందిరాగాంధీకి ఎన్నిలక్షలు?"-ఇవే అంచనాలు ఎక్కడ విన్నా! జనంద్రుష్టికాదు, సభానిర్వాహకుల లక్ష్యంకూడా అదిగానేకనపడ్తోంది; కడకిదొక పసుగుపందెంగా మారిపోయి వస్తుంది.



ఒంగోలు ఎ. బి. ఎం. డిగ్రీకళాశాల మైదానంలో జనసమూహంకాదు. ప్రవాహం అనిపించేట్లున్న బహిరంగసభలో ప్రసంగిస్తున్న ప్రధాని ఇందిరాగాంధీ

మొదలయింది. ఇందిరాగాంధీ హెలికాప్టర్ దిగి, కార్లో సభాస్థలికి వచ్చేదారికి యిరుప్రక్కలా జనం బారులుబారులుగా


సరిగ్గా పదిన్నరకు ఇందిరాగాంధీ సభావేదిక చేరుకునేసరికి, మైదానంలో ఇసకేస్తే రాలనిజనం. ఎన్నివేలు ఎన్ని

ఇక్కడొక మాట - ఈజనసంఖ్యను గూర్చి ఎందుకింతగా చెప్పాల్సివస్తోం

ఏమైనా, ఒంగోలు ఇందిరాగాంధీకి

—మి: 8 వ పేజీలో

only 20 days OFF SEASON Bumper Offer



Kelvinator
REFRIGERATORS (SALES & SERVICE)
OFF SEASON PRICES
ESTD 1939
సాయినాథన్ & కంపెనీ
ట్రంకురోడ్డు - నెల్లూరు ఫోన్: 5078
NAGA

Sri Sarvodaya College, Nellore

WANTED PART-TIME LECTURER IN ECONOMICS

MINIMUM 55% OF MARKS AT POST GRADUATION CANDIDATES WITH SPECILIZATION IN RURAL BANKING OR RURAL DEVELOPMENT ONLY NEED TO APPLY. APPLICATIONS SHOULD REACH THE UNDER SIGNED WITH IN FIVE DAYS AFTER THE PUBLICATION.

-G. C. SUBBARAYULU SETTY
Secretary & Correspondent.

# ప్రతిపక్షాలకు ఎంతదుర్గతి పట్టింది!

'ఎన్నియో యుద్ధముల నారియుతేరిన స్వర్ణమూర్తి' సర్దార్ గౌతులచ్చన్నంతటి వాడే 'అన్యధా శరణంనాస్తి, త్వమేవ శరణంమమ' అంటూ శ్రీ మదెంటీరామారావును ఆశ్రయించారంటే, మన రాజకీయాలేదశకు వచ్చింది చెప్పకనే చెప్పి

ఈవారం .

పట్టయింది! బాబుల్ రెడ్డి(జనతా), అచ్చన్న మంకర సత్యనారాయణ (లోక్‌దళ్), బండారు దత్తాత్రేయ (బిజెపి), రొండా నారపరెడ్డి (కాంగ్రెస్ ఎస్)- ఐదుగురూ తామూ పంచపాండవులమని భ్రమించి పట్టున్నారు. 'తెలుగుదేశం' హీరో తెర మీదనేకాక నిజజీవితంలో కూడా శ్రీకృష్ణ పరమాత్మ వేషవి ధాంపంచినట్టున్నారు- మొన్న 23 తేది ఎన్. టి. ఆర్. ను ఆశ్రయించి, 'అడియేన్‌దాసన్' అన్నారు. తమరు 174 స్థానాలు స్వీకరించి, మాకు

120 పారేయ్యండి; మేము తలాకొన్ని పంచుకొని శిరిగాడ్డిల పడావుని వారు శ్రీవారికి విన్నవించుకున్నారట. శ్రీవారు విన్నారేకానీ, అవునని కాదని అనలేదట. 31 తేది గడువు పెట్టినా, పెట్టినగడువు తీరినా, శ్రీవారు కించిత్తయినా కదలలేదు.

మరొకవైపు ప్రశ్నలవర్షిమందరత్నం, వీరం రాజశేఖరరెడ్డి తదితరులుకూడా ఎన్. టి ఆర్. పొత్తుకు పాంచి పొంచి వున్నారు- అది పత్రికలో చూసిన ఒక మిత్రుడు ' ఆహా! కుంజరయూధంబు దోమకుత్తుకజొచ్చెన్ ' అన్నారు. జొచ్చెన్ కాదు; 'జొచ్చుజూచెన్' అని సవరణ.

చరణ్ చురక-

ఫెర్నాండెజ్ కోపం

లోక్‌దళ్‌నాయకుడు, మాజీ ప్రధాన మంత్రి చరణ్‌సింగ్ 'తెలుగుదేశా'న్ని దున్మాత్రిపోశాడు. ప్రాంతీయ పార్టీలు జాతీయసమైక్యతకు, సమగ్రతకు ముప్పు

—కొరకు 10 వ పేజీలో




ఇదిగో! క్రొత్త

ప్రెస్టేజ్

NAGA

ఫోన్: 4212

బాబు ఎలక్ట్రానిక్స్

కాపువీధి నెల్లూరు



నిరుద్యోగులకు శుభవార్త!

సింహపురి స్టడీ సర్కిల్

S. B. I. Clerks Dec. 82 Exam.

Last batch Coaching

Bank Po's IInd Batch Coaching

నవంబరు 9 తేదీ నుండి సగర్వంగా ప్రారంభిస్తుంది. మీ ఉద్యోగ ప్రయత్నంలో మీకు అన్నివిధాల సహకరించి సహాయపడేది.

సింహపురి స్టడీ సర్కిల్

వెంటనే మీ సీటు రిజర్వుచేసుకోండి!

B. A., B. Com., B. Sc., ఇంటర్మీడియట్ అన్ని సబ్జక్టులలో అత్యుత్తమమైన చక్కటి ఫలితాలనిచ్చే శిక్షణకొరకు వెంటనే సంప్రదించండి.

60 రోజులలో ఇంగ్లీషు చక్కగ వ్రాయను, మాట్లాడను నేర్చుకోండి. ఇంగ్లీషు స్పెషల్ కోచింగ్ కోర్సులో చేరండి. మీకు అన్ని వివరములు ఇచ్చువారు:

డైరెక్టర్

సింహపురి స్టడీ సర్కిల్,

16/2032 విజయమహల్ దగ్గర - నెల్లూరు-524 001.


అది మంచినీటి ఊట.. అచ్చదనమే దానిసొగసు.. అది ఆరంజ్యోతి

# స్వచ్ఛందకవి కుందుర్తి

★ కె. వి. రమణారెడ్డి ★

మృత్యుంజాంటి మరో మంచికవి దాటుకున్నారు తొందర,గొంతుపెనుగులేకుండా నాలుగుదశాబ్దాలనుండి "విజయకవనదనివ మోగుతూనే"లా కుందుర్తిఅంజనేయులు కవితాక్షరతోకానికి కాంతినిస్తూవచ్చి, హైదరాబాదులోని ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌లో మొన్న 25తేది కన్నుమూశారు, "నయాగరా" తరంగకవులలో మిగిలింది ఒకరిద్దరే; ఎందరైనా, కుందుర్తి మరణం కలిగించినవెలితి తీరేదికాదు.

వ్యక్తిగానూ కవిగానూ పెద్దమనిషి అనదగిన కుందుర్తికి కాసింత కావవెర్రి లేకుంటే వచనకవితగురించి మినీ కవిత గురించి అనవసరమైన వాదోపవాదాలలో తలదూర్చేవాడు కాదు. ఈ వివాదాలైనా రాగద్వేషాలకు అతీతంగానే సాగాయంటే దానికి ఆయన సౌజన్యమే కారణం. 'ఫ్రెండ్స్ ఫ్రంట్' అని హైదరాబాదులో కుందుర్తి నెలకొల్పిన సంస్థ ఒక వేదికేగాని, కొందరనుకొన్నట్టు పీఠంలాంటిదేమీకాదు: కుందుర్తి పీఠాధిపతికాలేదు. కొత్తతరానికి చెందిన కవులను ప్రోత్సహిస్తూ పీఠికల ద్వారా వాళ్ళను నిర్మొగమాటంగా సన్మానిస్తూ విధానానికి విస్తృతంగానయినా సున్నితంగా ప్రకటిస్తూ కుందుర్తి వచనకవితను ఉద్యమస్థాయికి చేర్చారు. అరవయ్యేళ్ళకితం తాను పుట్టి పెరిగిన పలనాటిసీమలో నవయువ్వన దశలో నాయని సుబ్బారావు, కొలవెన్ను రామకోటేశ్వరరావు, వెల్లంకొండ రాఘవరావు వంటివారితో ఏర్పడినపరిచయం ఒక్కటే కుందుర్తి కవివ్యక్తిత్వాన్ని నిర్ణయించివుంటే, ఆయన కవిత ఆధునికతా ముద్రను గాఢంగా ధరించేదికాదు నల్లైదేళ్ళక్రిందట గుంటూరు కాలేజిరోజుల్లో

దేవరాజు కృష్ణశర్మ, అంతకంటె "ఎరీ" నవ్యకవి శిష్టులాలతో ఏర్పడిన సాంగత్యం ఫలితంగా, నర్సారావుపేట హైస్కూలు నాటి సాంప్రదాయకత పక్కకుతప్పుకుంది గాని పూర్తిగా వైదొలగలేదు. ఛందోబద్ధమైన వృత్తాలతో, రాష్ట్రాభిమానాన్ని కొత్త కాల్పనికతాగేయంతో ప్రదర్శించే

ఇతివృత్తాలతో, విశ్వనాథ సత్యనారాయణ అవార్యత్వాన్ని శిరసావహిస్తూ వచ్చిన కుందుర్తి, నవ్యసాహిత్యపరిషత్ ఆవరణలో తన సమవయస్కులైన కవి మిత్రులతో అడుగుమోపాడు. వెనకటి 'నవ్యకావసమితి' మరుగునపడింది, ఐతే నవ్యసాహిత్య పరిషత్ అగ్నికీలలవంటి ఈ యువకవుల మూలంగానైనా తన ప్రాబల్యాలను ఎగసన తోసుకోలేకపోయింది. అప్పుడప్పుడే మొదలైన అభ్యుదయ రచయితలసంఘానికి దానితో పాటు కమ్యూనిస్టు ఉద్యమానికి వీళ్ళల్ల గట్టిమేలే జరిగింది. అయితే కుందుర్తి ఎన్నడూ ఆ రెండింటి పూర్తి విధేయుడు

కాలేదు. జవహర్లాల్‌నెహ్రూ కొటుమీదిరో జా పువ్వు మీద మోజు తీరలేదు. బూర్జువా జాతీయతావాద పరిధిని పూర్తిగా బయటపడలేదు. కమ్యూనిజం అంటే ఇష్టమూ వుండేది. ఇలా ద్వంద్వాల ఆకర్షణలకో కుందుర్తి తావన రెండుగుర్రాల సవారీగాగుంటూ

వచ్చింది. అయితే ఏకపక్షంగా వరుస వనో ఆత్మవంచనవో కిన్నాంగా పెంచుకోలేదు. నిష్కపటం కుందుర్తి స్వభావ్రం.

విడివిడిగా వారపత్రికలలో శ్రీశ్రీ 'మహాప్రస్థానం' గీతికలు వెలువడుతూ గుండెలలో సందడిచేస్తున్నకాలంలో, కుందుర్తి బెల్లంకొండ, విల్సాని,పోలార్, మక్కం తిరుగుబాటుగురించి సాకి ఫికీయుద్ధంగురించి ఠాకూర్ చంద్రసింగ్ గురించి రాసిన పదునైన కవితలు పరిసరిగా 'నయాగరా' పేరున 1944 లో అభ్యుదయకవిత్వానికి శ్రీకారం చుట్టాయి.

—కొరకు 10 వ పేజీలో


వాకాడులో ఇండ్లస్థలములు అమ్మబడును

వాకాడు తాలూకా ఆఫీసు ప్రక్కన సర్వే నెం. 107, 1 8 లలో మంచి ఇండ్లప్లాట్లు అమ్మబడును.

వివరములకు :

మాంగుంట సుందరరామరెడ్డి

వాకాడు.


## ఇది అసాధ్యం కాదు....

మనకు ఏ కొరత ఉన్నా నిరాశావాదుల లేమిలేదు. నిస్పృహతో మాట్లాడేవారి కరువు లేదు. నిర్మాణాత్మకం కాని విమర్శలో నిమగ్నమయ్యే వారిసంఖ్యఅధికం- 'విమర్శ మనదేశంలో ఒక పరిశ్రమ. అని చాల సంవత్సరాల క్రిందట జవహర్లాల్ అన్నారు. 'అయ్యో, ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. నిత్య జీవితావసర వస్తువులు అందుబాటులో లేవు. నిరుద్యోగం వికటాట్టహాసం చేస్తున్నది. నిలువ నీడలేదు. దారిద్ర్యరేఖ దిగువన ఉన్నవారి సంఖ్య పెరిగిపోతున్నది. ద్రవ్యోల్బణం విజృంభిస్తున్నది. విద్యాసంస్థలలో, వైద్యశాలలలో, రైళ్ళలో, బస్సుల్లో నిశ్వాసించడానికయినా స్థలంలేదు.... అంటూ నిరాశా నిస్పృహలతో కుమిలిపోతూ, పొరుగున వున్నవారికి సైతం పిరికితనం నూరిపోస్తూ, జీవితాన్ని భయంకరంగా చిత్రించుకునే వారు మన మధ్య అనేకులున్నారు-

ఈ అనేకులలో మీరొకరు కాకండి
జీవితం అందమైనది.
సమస్యలు, సమరం జీవితంలో సహజమే-
'అడ్డంకులన్నిటిని అధిగమించగలం'
అని వివేకానందుడి వాణి మారుమోగింది-
ఈనాటి జీవిత సమస్యలను పరిష్కరించడం.
అధిగమించడం అసాధ్యం కాదు,
సమస్యలను అధిగమించడానికి, నిరాశా నిస్పృహలను
దూరం చేయడానికి
కుటుంబ నియంత్రణ, సంక్షేమ విధానం
మంచైన మార్గం..................

రాష్ట్ర కుటుంబ సంక్షేమశాఖ
సుల్తాన్‌బజారు - హైదరాబాద్.

DIPR NO. 2867/C3/Advt. 11/82

# తుఫాన్ పంపకాలలో దగా దోపిడి- దీనికిక అంతమే లేదా?

నవంబరు ఒకటో తేదీవరకు మొత్తం 14 తాలూకాలలో విడిదిలా గ్రామాల్లో తుఫాన్ బాధితులకు రూ. 3,06,81,811 ల నగదు; 2659-210 మెట్రిక్ టన్నుల బియ్యం పంపకమైనట్లు అధికార వర్తమానం. ఆత్మకూరు, ఉదయగిరి, కావలి, వింజమూరు తాలూకాలలో చిల్లిగవ్వకూడా పంపకం జరేదు. తాలూకావారీ పంపకం వివరాలు పైన ఇవ్వబడిన పట్టికలో చూడండి.

పైకంకెలనుజూస్తే నష్టాన్నిబట్టి సహాయం జరిగిందా, సహాయపు మొత్తాన్నిబట్టి నష్టాన్ని అంచనావేసుకోవాల్నా అనే తర్కం సందేహం కలుగుతుంది. ఏమైనా అన్నిచోట్ల ఒకేమాత్రాన్నిబట్టినద్ధతిగా పంపకం జరగలేదేది స్పష్టం. అధికారులవ్యవహారాన్ని బట్టి రాజకీయ పైరవీకారుల జోక్యాన్నిబట్టి, ప్రజల దౌర్జన్యాన్నిబట్టి పంపకం జరిగిందను కోవచ్చు. కలెక్టరు కుమారి సుజాతారావు తనశక్తిమేరకు నిజాయితీగా వ్యవహరించినా, ఈరోజుల్లో అందరూ సహకరిస్తేతప్ప ఒక్కరు ఏమి చేయగలుగుతారు? అవినీతి ధ్యారాలను కలెక్టరు సుజాతారావుకూడా కొంతవరకు నిస్సహాయురాలైందనే అనుకోవాలి.

అధికారయంత్రాంగాన్ని ఒకే విధంగా వ్యవహరించలేదు. ఒకవూళ్లో ఒకబృందం ఆదేశాలను తు.చ. తప్పకుండా అనుసరించినప్పటికీ కాకేన గ్రామంలోనే మనది మరోబృందం ప్రక్కగ్రామంలోనే మనది పోయేదేముంది అనేధోరణిలో ఉదారంగా పంపకం చేసింది. కొందరు అధికార్లు రాజకీయవాదులకు, గ్రామస్థుల జోక్యానికి

—కొరవ 7 వ పేజీలో

### తే 1-11-82 వరకు తుఫాన్ బాధితులకు జరిగిన సహాయం

| తాలూకా | మొత్తం గ్రామాలు | సహాయం పొందిన కుటుంబాలు | నగదు (రూపాయలు) | బియ్యం (మె. టన్నులు) |
|---|---|---|---|---|
| నెల్లూరు | 51 | 27480 | 3502125 | 270-480 |
| ఇందుకూరుపేట | 51 | 4023 | 343025 | 43-750 |
| రాపూరు | 110 | 11105 | 1235900 | 103-710 |
| పొదలకూరు | 58 | 10028 | 1124500 | 121-560 |
| గూడూరు | 86 | 27687 | 5913831 | 535-450 |
| నాయుడుపేట | 104 | 26387 | 5246275 | 452-400 |
| సూళ్ళూరుపేట | 99 | 25144 | 4535630 | 402-860 |
| వెంకటగిరి | 163 | 15000 | 2140000 | 208-000 |
| వాకాడు | 84 | 27806 | 6548500 | 521-000 |
| కోవూరు | 43 | 215 | 42025 | — |
| మొత్తం | 849 | 174875 | 30681811 | 2659-210 |

### గూడూరు డి॥ ము॥ కోర్టులో

O. S. 191/78 E. P. 51/82

గ్రిద్దలూరు వెంకటసుబ్బారెడ్డి —వాది

షేక్ కాలేషా —ప్రతివాది

యీ వెంబడి డిక్రీ మొత్తం వగయిరాలు రాబట్టుకోగలందులకుగాను ప్రతివాది తాలూకు అడుగున కలిన షెడ్యూలు దాఖలా సొత్తులను 22-11-1982 తేదీన పగలు 11 గంటలకు పై కోర్టువద్ద బహిరంగముగా వేలం వేయబడును

— షెడ్యూలు —

నెల్లూరు రి॥ డి॥ యిలాకా నాయుడుపేట సబ్ రి॥ డి॥ లో వేసిన నాయుడుపేట తాలూకా అవార్ల పార్లపల్లి గ్రామంలో ప్రతివాది రెవ్యెండేటు (J.D.s) హక్కు అనుభవముగల భూముల వివరములు–

| నెం | పట్టా నెం. | సర్వే నెం. | విస్తీర్ణం. యకరాలు | Hc. | మాగాణి లేక మెట్ట |
|---|---|---|---|---|---|
| 1 | 17 | 5/1J | 0-93 | 0-37 | మాగాణి |
| 2 | 17 | 6/1A | 0-57 | 0-23 | Do |
| 3 | 17 | 6/1B | 0-75 | 0-30 | Do |
| 4 | 17 | 6/1C | 0-76 | 0-30 | Do |
| | | | 3-01 | | |

వాటి యొక్క క్రయం రూ. 4500-00

అమోనావారి క్రయం రూ. 4600-00

సి. వి. సుబ్బారెడ్డి

వాది తరపు అడ్వొకేటు

★ ★ ఈవారం చిత్రం ★ ★

## ఇదీ మన మురికిపాలిటీ!

దారపాలరాదే మునిసిపాలిటీకి మురికిపాలిటీ అని ముద్దుపేరు వచ్చినందారి. మరి, మురికిని పెంచి పోషించడంతో మన నెల్లూరు మునిసిపాలిటీకి ఎప్పుడూ ముందడుగే!

ఈ బొమ్మ చూడండి: మన మునిసిపాలిటీకి మురికిపై ఎంత పోతాయి. ఇక అక్కడ వ్యాపారంచేసే వారి పరిస్థితేమిటో చెప్పడికెరుక.

ఇదివరకు అక్కడొక మురుగుకాలువ వుండేది. ఇప్పుడు దానిమీద స్లాబ్ పోశారు. ఆ కొత్త స్థలాన్ని ట్రంకురోడ్డు హోటళ్ళు పుల్లాకులు పారేయడానికి వాడుకొంటున్నాయి. అందుకే ఇంతగబ్బు.



ప్రేమో అర్థమౌతుంది. కాపువీధి నడిమధ్యలో, విమల్ శిల్కుహౌస్ ఎదురుగా మున్సిపాలిటీ నాటకప్పైరోజులా ఈ చెత్తకుప్ప దర్శనమిస్తూనేవుంటుంది. దానిని ఎప్పుడు వాలుగైదు వీధిపశువులు కలిసెదుతూనే వుంటాయి. దీనివల్ల ఆ వీధిలో ఆ కొత్త నడివనంతసేపూ ముక్కుమూసుకోవాల్సి వస్తే ఈ స్థలం మునిసిపాలిటీకి ఎందుకూ పనికిరాదు. దాన్ని శుభ్రంగా వుంచడం వారి తరంకాదు. ఎవరికైనా అమ్మేస్తే. వారైనా ఉపయోగపెట్టుకుంటారు కదా? లక్షల్లో వ్యాపారం జరుగుతూ, నిత్యం రాముందాడిగా జనంతిరిగేచోట ఇటువంటి దిష్టిబొమ్మలు దేనికి?

## కాంట్రాక్టులలో కుంభకోణం!

మునిసిపల్ స్కూలు 'భవనం' మీద విరిగిన రేకు అతికించడానికి పదివేల రూపాయలా? సైడుకాలవలో మురికి తీయించడానికి ఐదువైఅయిదువేలా? స్కూలుప్రహరీగోడ కట్టించడానికి కాదు-మరమ్మతు చేయించడానికి పదివేలా?

దోపిడీ అవాల్నా, దుర్మార్గం అవాల్నా దీన్ని? వర్కార్డుసొమ్ము ఎంత తేరగా దనుకున్నా, ఇంత బరితెగింపా? ఇంత దురాశా?

ఛేర్మన్ ఆనం వివేకానందరెడ్డి, మరి కొందరు కౌన్సిలర్లు దీన్ని పసిగట్టి కలెక్టరుకు ఫిర్యాదుచేయడంతో రచ్చకెక్కింది

—కొరవ 7 వ పేజీలో

## నెల్లూరు మునిసిపాలిటీ ఘనకార్యం!

ఏదోపిసి కొల్లబోతుంటే ఎవరో గోచి లెగబట్టుకొని పరుగెత్తినారన్నట్టున్న ఈ కుంభకోణం ఎక్కడిదో కాదు- మన ఘనత వహించిన నెల్లూరు మునిసిపాలిటీకి! తుఫాను పనులక్రింద 2 లక్షలా 28 వేల రూపాయలకు ఎస్టిమేట్లు తయారు చేశారట మన మునిసిపల్ ప్రభువులు. అన్నీ స్కూలుభవనాల రిపేర్లుగిర్లు వగైరాలా విల్లరమల్లర పనులే! అవైనా మునిసిపల్ అధికారులు వ్యయంగా చూచి, ఎస్టిమేట్లు తయారుచేశారా అంటే అదీ లేదు. ఆఫీసులో కూచొని రాత్రికిరాత్రి తయారుచేసి, మర్నాడు ఉదయానికంతా పంపకం చేయించేశారట.

ఈ గూడుపుఠాణి అంతా గుట్టుచప్పుడు కాకుండా జరిగిపోయిందంటేదేహానీ. వైస

### బాలాజీనగర్‌లో బ్యాంకు

బ్యాంకు పెట్టుటకు అన్నివిధముల వసతులుగలిగిన యిల్లు, మెయిన్‌రోడ్డు మూడవ క్రాసురోడ్డువద్ద, మంచి సెంటరునందు కలదు. ఇంకనూ బ్యాంకుకు కావలసిన వసతులు కల్పించబడును.

Contact : G. SUBRAHMANYAM
19/46, Balaji Nagar, Nellore-2

FIRST TIME IN NELLORE

With the cost of ONE Air-conditioner make your Entire house Air-condition

— CONTACT —

PARAGS
HOUSE OF COMFORTS

A Dependable Dealer for Domestic Appliances
Opp. DISTRICT COURT – NELLORE.

(We also undertake Repairs of All Types of Refrigirators, Air-conditioners, Water coolers, Bottle Coolers and other cooling Equipments)

# సినిమా

○ బ్రహ్మానందరావు ○

## కొత్తతీరులో 'కొత్తనీరు'

మార్పు రెండువైపులా పదును వున్న కత్తి. మార్పుతెచ్చేవాళ్ళకు, మార్పుకు గురి అయినవారికి తాత్కాలికంగా గాయాలు తప్పవు. మార్పువాగై, వరదై వస్తుంది. ఆ వడిలో అదుపుకుడులో కొత్త వెల్లారం, పెట్టుబడిమాతోపాటు అమాయకులు కూడా కొట్టుకుపోతారు. కొందరు బలి అవుతారు. నాగరికతకు దూరంగా, ఎక్కడో పల్లెసీమలో వున్న నాగరికత కుడి కాలు పెట్టినా, ఎడమకాలుపెట్టినా తేడా రాదు. విపరీతమైన సంచలనం, విధ్వంసమైన అలజడి, దానిఫలితాలుకూడా ప్రశాంతంగా ఉండవు. పెచ్చరిల్లిపోతుంది. కాని వచ్చిన నాగరికత, మార్పు శిక్షవేస్తుంది. అనివార్యంగా మారతుంది. ఈ అలజడి, సంచలనం వెగినెరగని జ్ఞాపకాలుగా మిగిలిపోతాయి.

ఈ సందేశాన్నిచ్చే చిత్రం చిత్రసాహితి వారి 'కొత్తనీరు' కె. ఎస్. ప్రకాశ్‌రావు దర్శకత్వం వహించి నిర్మించిన ఈ చిత్రం కన్నడ, తమిళ భాషల్లో విజయవంతంగా ప్రదర్శింపబడింది. చంద్రమోహన్, దీప హీరో హీరోయిన్‌లుగా నటించిన 'కొత్తనీరు'కు సహనిర్మాత కె. కృష్ణమోహన్.

## స్టడీగా శోభన్‌బాబు

శోభన్‌బాబు ఎప్పుడూ వార్తల్లో కనిపించే వ్యక్తి కాదు. తనపనేదో తాను చూసుకుంటూ, వివాదాల్లోకి రాకుండావుండే వ్యక్తి.

ఆయన నటించే చిత్రాలేమైనా వున్నాయా అని పరిశ్రమలోనివారికే అప్పుడప్పుడు సందేహం కల్గిస్తుంటుంది. కాని ఆయనకు పటిష్టమైన చిత్రనిర్మాతలున్నారు. ఇప్పుడాయన రామానాయుడు నిర్మిస్తున్న చిత్రంలో కూడా హీరో!

శోభన్‌బాబునటించిన 'ప్రేమమూర్తులు' నుంచి ఈనాటి 'ప్రతీకారం' వరకూ అన్నీ శతదినోత్సవాలు జరుపుకున్న చిత్రాలే! ఇప్పుడు విడుదలయిన 'ఇల్లాలి కోరికలు' కూడా విజయవంతం కావచ్చు!

## చిరంజీవి! వెరైటీ కావాలి!

ఈనాటి వర్ధమాన కథానాయకుడు చిరంజీవి అతను నటించే చిత్రాలసంఖ్య ఎక్కువగానేవుంది. అందులోనూ చిరంజీవి- రాధిక జంట ప్రముఖంగా వుంది. 'న్యాయం కావాలి' చిత్రంనుంచి ఆ జంట విజయవంతమైనదిగా పరిగణింపబడుతూ వస్తోంది. ఈమధ్య చిరంజీవి నటించిన చిత్రాలెన్నో వచ్చాయి. కాని 'ఇంట్లో రామయ్య వీధిలో కృష్ణయ్య' తర్వాత అంతగా విజయవంతమైన చిత్రాలులేవు. చిరంజీవి-రాధిక జంటను ప్రేక్షకులు చూసిచూసి విసుగెత్తిపోతున్నారని వార్తలు వస్తున్నాయి. చిరంజీవి హీరోగా నిలబడాలంటే ఒక్క రాధికతోనేగాక మరికొందరు హీరోయిన్లతోకూడా నటించే విధంగా ఏర్పాటు చేసుకుంటేమంచిది. కథల్లోకూడా వెరైటీ ఉండేట్లుగా చూసుకోవాలి. కేవలం ఏక్షన్ ఓరియెంటెడ్‌గా ఉంటే ప్రయోజనంలేదు.

# అతుకుల బొంత 'ఇల్లాలి కోరికలు'

కోర్కె మానవసైజం. మానవుడన్న ప్రతివాడికి కోర్కెలుంటాయి. అందులో ఇల్లాలికోర్కెలు ప్రత్యేకం. ఆమె జీవితం లాగానే, ఆమె కోర్కెలుకూడా మగని చుట్టూ అల్లుకొని వుంటాయి. మూడవావికి ఎంతో స్వల్పంగా కన్పించే ఆ కోర్కెలే, ఆమె జీవితంలోని సుఖానికి కొండగుర్తులుగా వుంటాయి. అవి నెరవేరకుంటే, ఇంక ఏమిచేసినా, ఏమియిచ్చినా ఆమెకు అసంతృప్తే.

సురేష్ ఇల్లాలు భారతికి కూడా కోర్కెలు కొల్లలు. మగవాడి దుర్మార్గపు లక్షణం, రాక్షసత్వానికి బలైపోయిన అక్క జీవితాన్ని కళ్ళారాచూసిన ఆమెకు, తన మగడు శ్రీరామచంద్రుడు కావాలని ప్రగాఢవాంఛ. పెళ్ళికిముందే భారతి సురేష్‌చేత చేతిలో చెయ్యేయించుకొని బాస చేయించుకుంటుంది కూడా!

కాని, బలహీనత మగవాడి ప్రథమ లక్షణంకదా! సురేష్ బలహీనతలను దాచుకోలేకపోవడంతో, భారతికి వెర్రెక్కుతుంది. అతడు సిగరెట్ త్రాగినా, ఒక పెగ్గు విస్కీ కొట్టినా ఆమెకు కోపమే. ఒకటిరెండుసార్లు ఓర్చుకున్నా, ఆతర్వాత ఆగలేక భారతి, ఇంటిని, ఇంటాయన్ని వదలి వెళ్ళిపోతుంది. ఆమె పోయినా, ఆమెమీదఅనురాగంపోని సురేష్, భారతి ప్రసవించిన బిడ్డను ఎత్తుకొచ్చేస్తాడు: బిడ్డ

ప్రసాద్

కోసమైనా ఆమె వస్తుందని అతని ఆశ. కాని, కవలపిల్లలకు తల్లయిన భారతికి ఇది తెలియదు. ఇద్దరుపిల్లలు పెరిగి పెద్దవుతారు. ఆరేళ్ళతర్వాత ఒకే స్కూలులో చేరిన పిల్లలనుచూసి ఇద్దరిలో అనుమానం రేకెత్తుతుంది. ప్రసవంనాటి లేడీడాక్టర్‌ద్వారా నిజంతెలుస్తుంది. కొన్నాళ్ళకు పిల్లలిద్దరూకలిసి, అమ్మానాన్నను కల్పుతారు. భారతి తనకోర్కెలను చంపు

—తరువాయి 10వ పేజీలో

# ప్రశ్నలు- జవాబులు

డి. వి. సుబ్రహ్మణ్యం గూడూరు

ఏకలవ్యపాత్రను, వందమారో, కృష్ణంరాజో ధరింపవలసి ఉంటే, అది ఇంకా బాగా రక్తి కట్టేది. కాదంటారా?

• అసలు వారెవరూ కాదు. పాండవులు కౌరవులు ద్రోణాచార్యునివద్దకు విలువిద్యను నేర్చుకోవడానికి వచ్చినప్పుడు వారి వయస్సెంత? బాగా ఎదిగినతర్వాత విలువిద్య నేర్చుకున్నారా? ఆలోచించండి.

ప్రశ్నలు

ఈ క్రింది చిరునామాకు పంపండి

Kolanu BramhanandaRao
20, Doraiswami Gramani Street,
MADRAS-600026.

పి. గిరిధర్ నెల్లూరు

రామారావు తన 60 ఏట పుణ్యదంపతులు అనే చిత్రం తీస్తానన్నారు. ఏమైంది?

• ఆయన మాటతప్పనని ప్రతీతికదా!

బి. శ్రీమన్నారాయణ నెల్లూరు


కొత్తనటులలో మంచిగుర్తింపు పొందిన శరత్‌బాబు, ఒకేఫార్ములా చిత్రాలలో నటిస్తే ఇమేజ్ దెబ్బతినదా? ఇతరచిత్రాల్లో అవకాశమిస్తే నటించడా?

• ఎందుకు నటించడు? 'సాగరసంగమం'లో నటించాడుకదా! శరత్‌బాబు 'మరోమలుపు' పోకడమని పైకెదగాలి!

ఎస్. కాలేషా సూళ్లూరుపేట

ఇప్పుడు ఏసినిమా చూసినా డిస్కో డ్యాన్స్ కనిపిస్తోంది: అసలు దెక్కడ పుట్టింది?

• పాశ్చాత్య చిత్రాలనుంచి అరువు తెచ్చుకున్నాం! —తరువాయి 10వ పేజీలో



ఎన్నేళ్లు గడచినా
కన్నీళ్లు తరగవు!

★

దూరమెంతయినా
దివ్యస్మృతి చెరగదు!

★

ఏలోకానవున్నా
ఈ నివాళి కరగదు!



మా ఇలవేలుపు
మా ఇంటి వెలుగు
మా భవిష్యత్తుకు
బంగారు సోపానాలు పరచి
మా అభ్యున్నతినే
సదా కాంక్షించిన
మా మార్గదర్శి

# స్వర్గీయ కరవళ్ల రామచంద్రారెడ్డి (చిన్నారెడ్డి)

(నెల్లూరు హోటల్ మంజు స్థాపకులు)

భౌతికంగా మమ్మువీడి రేపటికి పద్నాలుగు సంవత్సరాలు నిండుతాయి.
ఈ పదిహేనవ జయంతి సందర్భంగా ఆయన దివ్యస్మృతికి ఇదే మా

# కర్పూర హారతి

కె. వి. రమణారెడ్డి (కుమారుడు)
శ్యామల (కోడలు)
హోటల్ ఆర్. ఆర్. (బెంగుళూరు)

వెంకటసుబ్బమ్మ
(భార్య)
మనుమలు-మనుమరాళ్లు.. .మునిమనుమరాలు 'కావ్య' (అమెరికా)

కె. వి. కృష్ణారెడ్డి (కుమారుడు)
మగుణ (కోడలు) పద్మనాభునిసత్రం

Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press Thipparajuvari Street Nellore 1 (A.P)